ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది : 20-08-2025 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత మాజీ ప్రధానమంత్రి , భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి - సద్భావనా దివస్ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటున్నారు.
2. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి సంక్షమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.
3. మహిళా పోలీసుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క తెలిపారు.
4. కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరాను ఎప్పుడూ తగ్గించలేదని , రాష్ట్ర ప్రభుత్వం కృత్రిమ డిమాండును సృష్టించిందని BJP రాష్ట్ర అధ్యక్షులు N రామచంద్రరావు అన్నారు.

రాజీవ్ గాంధీ జయంతి

భారత మాజీ ప్రధానమంత్రి , భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి ని ఈరోజు దేశవ్యాప్తంగా సద్భావనా దివస్ జరుపుకుంటున్నారు. ఆయన సేవలను స్మరించుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హైదారాబాద్ సోమాజీగూడ సర్కిల్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పీసీసీ అధ్యక్షుడు B మహేష్ కుమార్ గౌడ్ , రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీ హనుమంతరావు నివాళులు అర్పించారు. దేశాన్ని ప్రపంచంతో పోటీ పడేలా మార్చిన దార్శనిక నాయకుడు రాజీవ్ గాంధీ అని మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుష్పాంజలి ఘటించారు. 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కును, స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లను కల్పించిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని ముఖ్యమంత్రి కొనియాడారు. ఢిల్లీలోని వీర్ భూమిలో రాజీవ్ గాంధీ సమాధి వద్ద ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నివాళులర్పించారు.

డెస్క్

వరదలు- ప్రాజెక్టులు

భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద కారణంగా రాష్ట్రంలోని కృష్ణా , గోదావరీ నదులపై ఉన్న శ్రీశైలం , నాగార్జున సాగర్ , శ్రీ పాదఎల్లంపల్లి , శ్రీరాం సాగర్ వంటి ప్రధాన ప్రాజెక్టుల్లో నీటి మట్టం పెరుగుతోంది. వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ఆయా ప్రాజెక్టుల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు 40 గేట్లు ఎత్తి 5 లక్షల 43 వేల క్యూసెక్కులకు పైగా నీటిని దిగువకు వదిలినట్లు అధికారులు తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు మీదుగా వాహనాల రాకపోకలు నిలిపివేశారు. శ్రీశైలం ప్రాజెక్టుకు 4లక్షల 50వేల క్యూసెక్కుల వరదనీరు వస్తుండగా క్రస్ట్ గేట్లు , విద్యుత్ ఉత్పత్తి ద్వారా అంతే నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ 26 క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 3లక్షల 60వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కుడి ,ఎడమ కాల్వలు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 50వేల క్యూసెక్కుల నీటిని బయటకు వదులుతున్నారు.

PTC మంచిర్యాల, నల్లగొండ

వరదలు ప్రమాద హెచ్చరికలు

భద్రాచలం వద్ద వరద నీటి మట్టం 44 అడుగులకు చేరుకోవడంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. గోదావరి పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు

తరలించాలని అధికారులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్ ఆదేశించారు.

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కర్ ఘాట్ వద్ద 15.89 మీటర్ల వరద ప్రవాహం పెరగడంతో అధికారులు రెండవ ప్రమాద హెచ్చరిక జారీచేశారు. దీనిపై  మరిన్ని వివరాలు  మా ములుగు జిల్లా ప్రతినిధి ముండ్రాతి ప్రతాప్ అందిస్తున్నారు.

**వాయిస్ కాస్ట్: ముండ్రాతి ప్రతాప్, ములుగు**

వర్షాల కారణంగా మహబూబ్ నగర్ జిల్లాలో నెలకొన్న పరిస్థితుల గురించి మా ప్రతినిధి గోకులం రవికుమార్ యాదవ్ అందిస్తున్న వివరాలు..

**సౌండ్ బైట్: వాయిస్ కాస్ట్: గోకులం రవి కుమార్ యాదవ్, మహబూబ్ నగర్**

PTC భద్రాచలం, మహబూబ్ నగర్, ములుగు

వరదలు మంత్రులు

జగిత్యాల జిల్లా ధర్మపురి వద్ద గోదావరి వరదను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పరిశీలించారు. వరద ఉధృతిని నిరంతరం గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని రెవెన్యూ , పోలీస్ అధికారులను మంత్రి ఆదేశించారు.

భద్రాచలం వద్ద గోదావరిలో 1వ ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్న నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో సహాయక బృందాలు సిద్ధంగా ఉండాలని , గ్రామ స్థాయిలో పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ రాష్ట్రంలో అక్కడక్కడా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

PTC జగిత్యాల జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం

ఆసిఫాబాద్ - జూపల్లి

ప్రభుత్వ పాఠశాలలు , సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి , ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో మంత్రి రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేసేలా అన్ని మౌలికవసతులను కల్పించి, కార్పొరేట్ స్థాయిలో విద్యను

అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మంత్రి వెంట ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఇతర అధికారులు ఉన్నారు.

PTC ఆసిఫాబాద్ జిల్లా

సంగారెడ్డి – ఆహార కమీషన్

రాష్ట్రంలో జాతీయ ఆహార భద్రతా చట్టం 2013 అమలు తీరును పరిశీలించేందుకు పంజాబ్ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు సంగారెడ్డిలో పర్యటిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం , రేషన్ దుకాణాలు , అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శిస్తున్నారు.

PTC సంగారెడ్డి

మహిళా పోలీసు - సీతక్క

మహిళా పోలీసుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. మహిళల పట్ల సమాజంలో చిన్నచూపును అరికట్టే బాధ్యత పోలీసులపై ఉందని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో ఈ ఉదయం ఏర్పాటు చేసిన మహిళా పోలీస్ తొలి సదస్సును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మొదటి సారి ఏర్పాటు చేసిన ఈ తరహా సదస్సులో మహిళా పోలీసులు ఇచ్చే సలహాలు , సూచనలపై ముఖ్యమంత్రి , హోమ్ మంత్రి రేవంత్ రెడ్డి సానుకూల నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. మహిళా

పోలీసుల వల్ల మహిళలు ధైర్యంగా పోలీస్ స్టేషన్ కొచ్చి న్యాయం పొందగలుగుతున్నారని మంత్రి చెప్పారు. వృత్తి ధర్మం - మాతృత్వం మధ్య మహిళా పోలీసులు సంఘర్షణలు ఎదుర్కొంటారని , వారి ప్రత్యేక అవసరాలు దృష్టిలో పెట్టుకుని పోలీస్ శాఖ మహిళా పోలీసులకు అండగా ఉండాలని సూచించారు.

MSL

BJP-యూరియా:

కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరాను ఎప్పుడూ తగ్గించలేదని BJP రాష్ట్ర అధ్యక్షులు N రామచంద్రరావు చెప్పారు. హైదరాబాద్ లో కొద్ది సేపటి క్రితం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం యూరియా అమ్మకాలను దుర్వినియోగం చేసిందని , కృత్రిమ డిమాండును సృష్టించిందని ఆయన ఆరోపించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో యూరియా పంపిణీ కోసం సమయం ఉన్నప్పటికీ, ముందుగానే యూరియా కొరత ఉందని రాష్ట్ర ప్రభుత్వం అనవసర ప్రకటనలు చేసి కృత్రిమ కొరత ను సృష్టించిందని , అసత్యాలు ప్రచారం చేస్తోందనీ ఆరోపించారు. యూరియాకు కొరత లేదనీ , ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందు రాష్ట్రం వద్ద 2 లక్షల 4 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఉందనీ , ఆ తర్వాత 5 లక్షల 18 వేల మెట్రిక్ టన్నుల యూరియాను ఇచ్చిందనీ చెప్పారు. తాజాగా 55 వేల టన్నుల యూరియాను విడుదల చేసిందనీ చెప్పారు. రైతుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత అన్నారు. యూరియా కోసం రైతులు ఆందోళన

చెందాల్సిన అవసరం లేదనీ , రాష్ట్రానికి కేటాయించిన యూరియాను పూర్తి స్థాయిలో సరఫరా చేయనున్నట్లు రామచంద్రరావు చెప్పారు.

MSL/ఎస్డీపీ

సీజనల్ వ్యాధులు

ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డ్రై డే , అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత ఆకాశవాణితో మాట్లాడారు. దోమలు పెరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**సౌండ్ బైట్: సిరిసిల్ల వైద్య అధికారిణి డాక్టర్ రజిత**

PTC రాజన్న సిరిసిల్ల

బాలిక చైతన్యం

సూర్యాపేట జిల్లాలో ప్రతి విద్యార్థినికి రాష్ట్రీయ బాలల సురక్షా స్క్రీనింగ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో భాగంగా బాలిక చైతన్యం కార్యక్రమం ద్వారా కిశోర బాలికలకు విద్య , మానసిక స్థితి, ఆరోగ్యం, పోషణ పై వివిధ సంక్షేమ వసతి గృహాల ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు.

పీటీసీ, నల్లగొండ

జూపల్లి - తల్లిపాలు

శిశువులకు తల్లిపాలు అత్యుత్తమ ఆహారం అని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన బేబీ ఫీడింగ్ రూమ్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ , పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వలన శిశువుల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా సమృద్ధిగా పోషకాహారం అందుతుందని తెలిపారు. ప్రతి శిశువుకూ తల్లిపాలు అందించాల్సిన అవసరాన్ని వైద్యశాఖ అధికారులు ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు వివరించారు.

నిర్మల్, పీటీసీ